టెండర్ నెం.7 దరఖాస్తు వెల రూ॥. 250/-

ఓం సాయి శ్రీ సాయి జయ జయ సాయి

# శ్రీ షిరిడి సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్


దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్.

ఫోన్ నెం.040-24066566, 24166566

www.saisansthan.in


## శ్రీ సాయి బాబా వారి లడ్డు ప్రసాదము తయారు చేయుట మరియు ఇతర ప్రసాదముల తయారు చేయుట కొరకు టెండర్ దరఖాస్తు.

సంస్థాన్ అవసరముల కొరకు శ్రీ సాయి బాబా వారి లడ్డు ప్రసాదము మరియు ఇతర ప్రసాదముల తయారి చేయుటకు ఆసక్తి గల వ్యక్తులు/ పార్టీల నుండి సీల్డ్ టెండర్లు కోరబడుచున్నవి. ఆసక్తి గల ఏజన్సీలు సంస్థాన్ పి.ఆర్.ఓ కార్యాలయములో రూ॥ 250/- చెల్లించి పొందవచ్చును. టెండరు ఫారము లను సంస్థాన్ వెబ్‌సైట్ www.saisansthan.in నుండి కూడా పొందవచ్చును. వెబ్ సైట్ నుండి దరఖాస్తు డౌన్‌లోడ్ చేయబడిన టెండరు ఫారంతో రూ॥.250/- లు అదనంగా చెల్లించవలసి ఉంటుంది. పూర్తి చేసిన టెండరు ఫారములను **తేది : 24.03.2024 ఆదివారము సా॥.6:00 గం॥ల లోపు సంస్థాన్ P.R.O కార్యాలయము నందు టెండర్ బాక్స్‌లో వేయవలెను. తేది. 25.03.2024 సోమవారము నాడు సా॥.5:00 గం॥లకు ఈ టెండర్ తెరువబడును.**

ఓం సాయి శ్రీ సాయి జయ జయ సాయి

శ్రీ షిరిడి సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్
(రిజిష్టర్ నెం. 646/92)
దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్ – 500 060
ఫోన్ నెం: 040–24066566,24166566
www.saisansthan.in

# శ్రీ సాయిబాబా వారి లడ్డు ప్రసాదము మరియు ఇతర ప్రసాదముల తయారు చేయుట కొరకు టెండర్ దరఖాస్తు.

శ్రీ షిరిడి సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్, దిల్‌సుఖ్‌నగర్, వారికి అవసరవసరములకు అనుగుణంగా కావలసిన మొత్తంలో లడ్డు ప్రసాదము మరియు ఇతర ప్రసాదముల తయారి చేసి ఇచ్చుటకు మంచి అనుభవం, ఆసక్తి గల వ్యక్తులు/ పార్టీల నుండి సీల్డ్ టెండర్లు కోరబడుచున్నవి. ఈ టెండర్లు, ఈ క్రింది నియమ నిబంధనలకు లోబడి సమర్పించవలెను.

## నియమ నిబంధనలు

1. సంస్థాన్ ట్రస్ట్ వారు పంపిణీ చేసిన ఫారములలో, దరఖాస్తు పూర్తి చేసి, కోరిన ఇతర పత్రములు జతచేసి సీల్డు కవర్‌లో ఈ టెండర్ దాఖలు చేయవలెను.
2. లడ్డు ప్రసాదము తయారీలో మరియు ఇతర ప్రసాదముల తయారీలో ఉపయోగించే అన్ని వస్తువులు అనగా శనగ పిండి, పంచదార, నెయ్యి వగైరా పదార్థములు సంస్థాన్ నుంచి సరఫరా చేయబడును. సంస్థాన్ అవసరాలను బట్టి కిలోల లెక్కచొప్పున తయారి దారులు సంస్థాన్ పరిసరాలలో మాత్రమే తయారు చేయవలసి ఉంటుంది.
3. **లడ్డు ప్రసాదము తయారీ మరియు ఇతర ప్రసాదముల తయారీ తేది. 01.04.2024 నుండి తేది. 31.03.2025 ఒక సంవత్సరము పాటు (12 నెలలు) తయారి దారులు తమ లేబర్ చార్జీలు ఒక కేజి చొప్పున తెలుప గలరు.**
4. తయారీదారులు లడ్డు ప్రసాదము తయారీలో మరియు ఇతర ప్రసాదముల తయారీలో నాణ్యత ప్రమాణములు పాటించవలసి ఉంటుంది.
5. సంస్థాన్ ఆవరణలో ఈ తయారీ ఉంటుంది. లడ్డు ప్రసాదము మరియు ఇతర ప్రసాదముల చేయవలసిన పరిమాణము ముందు రోజు తెలుప బడుతుంది.

6. లడ్డు ప్రసాదము తయారీ మరియు ఇతర ప్రసాదముల తయారీ దారులు వీరికి కావలసిన సామానుల యొక్క ఇండెంట్‌ను ట్రస్ట్ అధీకృతాధికారి నుండి ముందుగా అనుమతి పొంది స్టోర్స్ నుండి తీసుకొనవలసి ఉంటుంది.
7. లడ్డు ప్రసాదము తయారీ మరియు ఇతర ప్రసాదముల తయారీ దారులు ఎటువంటి పదార్థములను వ్యర్థము చేయకుండా శుచిగా శుభ్రంగా వంట చేసి, లడ్డు ప్రసాదము మరియు ఇతర ప్రసాదమలు తయారు చేసిన తర్వాత ప్యాకింగ్ చేసి ఇవ్వవలసి ఉంటుంది.
8. లడ్డు ప్రసాదము మరియు ఇతర ప్రసాదములూ తయారు చేయుటకు ఉపయోగించే పాత్రలు వారే శుభ్రం చేసి ఇవ్వవలెను.
9. అనుమతి లేకుండా ట్రస్ట్ కిచెన్‌లోనికి ప్రవేశము ఉండదు. లడ్డు తయారీ దారులు మరియు ఇతర ప్రసాదముల తయారీ దారులు వచ్చేటప్పుడు మరియు వెళ్ళే సమయాలలో భద్రత సిబ్బంది వారితో తనిఖీ చేయించుకోవలసివుంటుంది. ఎటువంటి పరిస్థితిలో ట్రస్ట్ సామాను బయటికి తీసుకొని పోరాదు.
10. శ్రీ సాయిబాబా వారికి లడ్డు ప్రసాదము మరియు ఇతర ప్రసాదములను ప్రసాదముగా సమర్పిస్తున్నందున మధ్యలో రుచి చూడడం, వస్తువులు –ఎంగిలి చేయడంచేయరాదు.
11. టెండర్లను ఎటువంటి కారణం చూపకుండా రద్దు చేయుటకు లేదా వాయిదా వేయుటకు సంస్థాన్ ట్రస్ట్ వారికి పూర్తి అధికారము కలదు.
12. GST మరియు ఇన్‌కమ్ ట్యాక్స్ చెల్లింపుదారులు మాత్రమే ఈ టెండర్ దాఖలు చేయుటకు అర్హులు. టెండర్ దరఖాస్తుతోపాటు, సంస్థ యొక్క GST రిజిస్ట్రేషన్ ఫార్మ్ మరియు ఇన్‌కమ్ ట్యాక్స్ రిటర్న్స్ మరియు PAN నెంబర్ కాపీని జతపరచవలెను.
13. టెండర్‌లో పాల్గొని టెండర్ కైవసం చేసుకొన్న లడ్డు మరియు ఇతర ప్రసాదముల తయారీదారులు సంస్థాన్‌లో పని ప్రారంభం చేయుటకు ముందు రిఫండబుల్ డిపాజిట్ రూ॥. 5,000/- (ఐదు వేలు మాత్రమే) (డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో మాత్రమే) ఏదైనా జాతీయ బ్యాంక్ నుండి ***శ్రీ షిరిడి సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్, ఛారిటీ దిల్‌సుఖ్‌నగర్,హైదరాబాద్*** వారి పేరున జమచేయవలసి ఉంటుంది.
14. అంతర్జాలము (Internet) ద్వారా డౌన్‌లోడ్ చేసిన దరఖాస్తుల రుసుం కొరకు రూ॥ 250/- (రూపాయలు రెండు వందల యాభై మాత్రమే) ల D.D ని (తిరిగి చెల్లింపబడదు) ఏదైనా జాతీయ బ్యాంక్ ద్వారా ***శ్రీ షిరిడి సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్, ఛారిటీ దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్*** వారి పేరున పొంది దరఖాస్తుతో జతపరచవలసి ఉంటుంది.

15. నిర్దేశించిన సమయము తర్వాత వచ్చిన దరఖాస్తులు ఎటువంటి పరిస్థితులోను ఆమోదింపబడవు.
16. ఆమోదము పొందిన టెండర్ సంస్థ యొక్క EMD మొత్తం తప్ప మిగిలిన టెండర్‌దారు EMDని టెండర్ తెరచిన 15 రోజులలో తిరిగి A/c Payee చెక్కు ద్వారా లేదా NEFT/RTGS లేదా నెట్ బ్యాంకింగ్ ద్వారా టెండర్ దాఖలు చేసిన సంస్థ పేరు మీద తిరిగి చెల్లింపబడుతుంది.
17. ఆమోదము పొందిన టెండరుదారు యొక్క EMD ని సరఫరా కాలపరిమితి పూర్తి అయ్యేంతవరకు సంస్థాన్ యందు Security Deposit గా ఉంచబడుతుంది.
18. టెండర్ ఖాయపరచిన తర్వాత నిర్ణీత నమూనా పత్రములో కమిటీ విధించే నిబంధనలకు బద్ధుడై లడ్డు ప్రసాదము తయారీ మరియు ఇతర ప్రసాదముల తయారీ దారులు సంస్థకు హామీ పత్రము వ్రాసి ఇవ్వవలెను.
19. టెండర్ దారుని యొక్క సరఫరా, సంతృప్తికరంగా ఉన్నచో ఆమోదింపబడిన నియమ నిబంధనలకు అనుసరించి టెండర్ యొక్క కాలపరిమితి పొడిగింపునకు అవకాశము ట్రస్ట్‌బోర్డు కలిగి ఉంటుంది. అటువంటి సమయములో ఇరుపక్షాల ఆమోదమును వ్రాతపూర్వకముగా చేసుకొనవలెను.
20. శ్రీ షిరిడి సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్ ధర్మకర్తలు, సిబ్బందితో ఎటువంటి లావాదేవీలు కలిగి వున్న వ్యక్తులు, లేదా రక్తసంబంధికులు ఈ టెండరు దాఖలు చేయుటకు అనర్హులు.
21. టెండరు ధరఖాస్తు పై ఎటువంటి కొట్టివేతలు లేదా దిద్దుబాట్లు ఉండరాదు. టెండరు దారులు కేవలం నలుపురంగు బాల్‌పెన్‌ను మాత్రమే ఉపయోగించవలెను.
22. గతంలో సంస్థాన్ టెండర్‌లో అనుమతి పొందిన రిటైల్ వర్తకదారులు/వివిధ సంస్థలు/ ఏజెన్సీలు- సరుకుల సరఫరాలలో/సేవలలో నాణ్యత లోపం మరియు జ్యాపం చేసిన వారు మరియు సంస్థాన్‌ట్రస్ట్‌కు బకాయిలు వున్నవారు ఈ టెండర్‌లో పాల్గొనుటకు అనర్హులు.

కార్యవర్గము

ఓం సాయి　　　　శ్రీ సాయి　　　　జయజయ సాయి


# శ్రీ షిరిడి సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్

(రి.నెం.646/92)

దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్-500 060

ఫోన్: 24066566

www.saisansthan.in


---

# శ్రీ సాయిబాబా వారి లడ్డు ప్రసాదము తయారు చేయుట మరియు ఇతర ప్రసాదముల తయారు చేయుట కొరకు టెండర్ దరఖాస్తు.

| |
|---|
| ఏజెన్సి లేదా యజమాని/ పాస్ పోర్టు సైజు ఫోటో |

1. సంస్థ పేరు :

2. చిరునామా :

3. GST రిజిస్ట్రేషన్ నెం :
   (కాపీ జతపరచవలెను)
4. ఇన్‌కమ్‌ట్యాక్స్ పాన్ నెం:
   (కాపీ జతపరచవలెను)
5. ధరావత్తు మొత్తం
   రూ.________________
   డి.డి. నెం.___________
   తేది: ________________
   బ్యాంక్ : _________________
   శాఖ : _________________
   చెల్లుబాటు అగు తేది:

6. టెండర్ దారుని యొక్క బ్యాంక్ అకౌంట్ నెంబర్ ____________________

అకౌంట్ దారుని పేరు ________________________________

బ్యాంక్ పేరు ______________________

బ్యాంక్ బ్రాంచ్ పేరు __________________

**IFSC Code**. ______________________

(గమనిక: బ్యాంక్ పాస్ బుక్ యొక్క మొదటి పేజి కాపీని జతపరచవలెను)

నేను/మేము పైన పేర్కొనబడిన వివరములు సరి అయినవి అని ధృవీకరిస్తూ, లడ్డు తయారీ ఇతర ప్రసాదముల తయారీ విషయములో శ్రీ షిరిడి సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్ వారి నియమ నిబంధనలకు లోబడి లడ్డు తయారీ మరియు ఇతర ప్రసాదముల తయారీ చేయడానికి వాగ్దానము చేయుచున్నాను.

తేది: సంతకము:

(స్టాంపు వేయవలెను)

పేరు:

హోదా:

చిరునామా:

ఫోన్

# శ్రీ సాయిబాబా వారి లడ్డు ప్రసాదము తయారు చేయుట మరియు ఇతర ప్రసాదముల తయారు చేయుటకు వివరములు.

| క్రమ సంఖ్య | వివరములు | యూనిట్ | Rate with Labour charges |
|---|---|---|---|
| 1 | లడ్డు ప్రసాద పరిమాణం – 80 గ్రాములు | 1,కిలో తయారీకి | |
| 2 | లడ్డు ప్రసాద పరిమాణం – 100గ్రాములు | 1,కిలో తయారీకి | |
| 3 | లడ్డు ప్రసాద పరిమాణం – 150గ్రాములు | 1,కిలో తయారీకి | |
| 4 | వడ ప్రసాదము తయారు చేయుట | 1,కిలో తయారీకి | |
| 5 | స్వీట్ బూంది ప్రసాదము తయారు చేయుట. | 1,కిలో తయారీకి | |
| 6 | బాదుషా తయారు చేయుట. | 1,కిలో తయారీకి | |
| 7 | మైసూర్‌పాక్ తయారు చేయుట. | 1,కిలో తయారీకి | |
| 8 | బూంది మిక్చర్ తయారు చేయుట. | 1,కిలో తయారీకి | |

తేది:

సంతకము

(స్టాంపు వేయవలెను)

పేరు:

హోదా:

ఫోన్ నెం.